# ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి వాల్ రైటింగ్

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం పెయింటింగ్ బ్రష్ చేతపట్టి రాసిన సునీతమ్మ




**కొల్చారం, ఏప్రిల్ 12 సిరి న్యూస్:**

: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పిలుపునిస్తున్నారు. ఇందులో భాగంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి స్వదస్తూరితో గోడపై వాల్ రైటింగ్ వేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో భాగంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కొల్చారం మండల పరిధిలో పర్యటించారు. శుక్రవారం సాయంత్రం రంగంపేట నుండి సంగాయిపేటకు వెళుతుండగా జోగిపేట- మెదక్ రోడ్డు పక్కన ఓ గోడపై పేయింటర్ బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభ వాల్ రైటింగ్ వేస్తూ కనిపించాడు.అది గమనించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కారు దిగి అక్కడికి వెళ్లారు. పెయింటర్ బార్డర్ గీసి తెల్ల రంగు వేసి సిద్ధంగా ఉంచిన గోడపై ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి స్వయంగా పెయింటింగ్ బ్రష్ చేత పట్టుకుని స్వదస్తూరితో తెలుగులో 'కేసీఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి', 'ఛలో వరంగల్' అనే నినాదాలు రాశారు.ఎమ్మెల్యే గోడపై రాస్తున్నంత సేపు నాయకులంతా ఆసక్తిగా తిలకించారు. ఎమ్మెల్యేతో పాటు పార్టీ మండలాధ్యక్షుడు గౌరీ శంకర్, యువత అధ్యక్షుడు సంతోష్ రావు, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ అరిగె రమేష్, మాజీ ఎంపీపీ మంజూల కాశీనాథ్, ఇంద్రసేనా రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మల్లేశం, రాజా గౌడ్, దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

**పెద్ద శంకరంపేట, ఏప్రిల్ 12 (సిరి న్యూస్):**



హనుమాన్ జయంతి పండుగ పురస్కరించు కొని పెద్ద శంకరంపేటలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. పలు ఆలయాలలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రామాలయం నుండి ప్రారంభమైన శోభా యాత్ర భవాని కమాన్, పాత బస్టాండు, కొత్త బస్టాండ్, ప్రియాంక కాలనీ, గాంధీ చౌక్, అంబేద్కర్ కాలనీ, మార్కండేయ మందిర్, బ్యాంకు గల్లి గుండా తిరుమలాపూర్ ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకుంది. అనంతరం ఆలయంలో సామూహిక హనుమాన్‌చాలీసా పఠనం చేశారు. భక్తులందరికీ తిరుమలాపూర్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యకమంలో అధిక సంఖ్యలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**వెల్దుర్తి ఏప్రిల్ 12 సిరి న్యూస్ :**



వెల్దుర్తి మండల కేంద్రంలోని విఠలేశ్వర దేవాలయం వద్ద శనివారంహనుమాన్ జయంతిని పురస్కరించుకొని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించారు.ఉదయం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీరామ నామ జపంతో గుడి ప్రాంగణం అంతా మారుమోగింది. మధ్యాహ్నం విజయోత్సవ ర్యాలీలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆ తరువాత గుడి వద్ద శ్రీ హనుమాన్ భక్త బృందం అన్న ప్రసాద వితరణ చేశారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

**చేగుంట ఏప్రిల్ 12 సిరి న్యూస్**



హనుమాన్‌జయంతి పండుగ పురస్కరించుకొని చేగుంట మండలం,చందాయిపెట్, కర్నాలపల్లి,మక్కారాజ్ పెట్, వడియారం గ్రామల లో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, ఆలయంలో, సత్యనారాయణ కథ,సామూహిక హనుమాన్ చాలీసా పఠనం చేశారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. . ఈ కార్యక్రమంలోపబ్బ నాగేష్ గుప్తా, శ్రీరామ్ పండరి,ఉప్పల కోటిలింగం, జూకంటి శోభన్, శిలా బాలేష్, బాసరాజు, బుడ్డ ప్రదీప్, రమేష్ సెట్, గ్రామ పెద్దలు యువకులు, మహిళలు,పాల్గొన్నారు.

# డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయి

## ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

**మెదక్ , ఏప్రిల్ 12 సిరి న్యూస్:**




: డ్రగ్స్ వల్ల సమాజంలో యువ శక్తి విచ్ఛిన్నం అవుతుందని జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలలో భాగంగా అవగాహన పోస్టర్‌ను ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయని అన్నారు.పోలీస్ శాఖ డ్రగ్స్ నిర్మూలన కోసం పని చేస్తుందని.. పౌరులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. యువత, విద్యార్థులు దేశ సంపద. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది. కావున విద్యార్థుల్లో, యువతలో మార్పురావాలని అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుందని మంచి భవిష్యత్తును కోల్పోతారని పేర్కొన్నారు.డ్రగ్స్ వినియోగం వల్ల సమాజంలో చెడ్డపేడు వస్తుందని.. గంజాయి కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహత్తరధర్మకార్యం

**సిద్దిపేట, ఏప్రిల్ 12 సిరి న్యూస్**



శ్రీశ్రీశ్రీ పరమపూజ్య మహా ప్రేమావతార మూలాది పరా స్వయంభూః సద్గురు పరబ్రహ్మ జైమహావిభోశ్రీః వారి దివ్య మహిమ అనుగ్రహముతో పవిత్ర చైత్ర మాస పౌర్ణిమ సందర్భంగా సిద్ధిపేట అర్బన్ లోని ఎన్సాన్ పల్లిలో ఓమౌజయాః ఏకోపాసన మహాధర్మం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఓమౌజయా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ అన్నదానం మహత్తర ధర్మ కార్యం అని వివరించారు. అన్నదాన కార్యక్రమంలో రెండు వేల మందికి పైగా ప్రజలు, భక్తులు పాల్గొన్నారని ఓమౌజయాః ప్రజ్ఞాన క్షేత్రం నిర్వహకులు వివరించారు. కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు ఎన్.ప్రశాంత్ గౌడ్, సిద్ధిపేట అర్బన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కె.బిక్ష పతి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కె.సత్య నారాయణ, కనకరాజు చంద్రారెడ్డి మల్లికార్జున్ రెడ్డి ఈ సేవలో పరార్ధ ఓమౌజయులు, సత్య ఓమౌజయులు, భక్తోమౌజయులు, ఓబిసి అర్బన్ మండల్ జనరల్ సెక్రటరీ బి.నవీన్ గౌడ్, గ్రామ అధ్యక్షులు నరేష్, బాబు, పరుశురాముడు, శేఖర్ పాల్గొన్నారు.